

మాట్లాడుతున్న వీసీ నర్సింహారెడ్డి

## త్రీడీ మిషన్‌తో అనేక ప్రయోజనాలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 29 : అధునాతన త్రీడీ మిషన్లతో సులభంగా అనుకున్న పరికరాలను తక్కువ ఖర్చుతో తయారు చేసే అవకాశముందని వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ కట్టా నర్సింహారెడ్డి అన్నారు. గురువారం వర్సిటీలో 'ఎంటర్‌ప్రెన్యూషిప్ ఇన్నోవేషన్ స్టార్టప్ డైరెక్టరేట్' ఆధ్వర్యంలో త్రీడీ ప్రింటింగ్ మిషన్ పనితీరు విధానం, ట్రైనింగ్‌పై ఒకరోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథులుగా వీసీ కట్టా నర్సింహారెడ్డి, రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెరుగుతున్న అధునాతన సౌకర్యాలతో ఏ పరికరాన్ని తయారు చేయాలన్నా తక్కువ శ్రమ, ఖర్చుతో అందుబాటులోకి వస్తుందన్నారు. వర్సిటీలో అనేక సౌకర్యాలు అందుబాటులోకి రావాల్సి ఉందని ఐఐటీ, ఎన్ఐటీలకు పోటీపడి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్తమ బోధన చేయాలన్నారు. వర్క్‌షాప్‌తో విద్యార్థులకు పలు రకాలుగా మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీదేవి, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

# కూకట్‌పల్లి ప్రజల ఆశీర్వాదం గొప్పది

■ కాంగ్రెస్‌ను గెలిపించి సోనియాకు కానుకగా ఇవ్వాలి: మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 29: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ పార్లమెంట్ స్థానాలను గెలిపించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి కానుకగా ఇవ్వాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. గురువారం కేపీహెచ్‌బీ కాలనీలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. నాడు కష్టాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నుంచి రేవంత్‌రెడ్డిని గెలిపించి పార్లమెంట్‌కు పంపడం వల్లే.. రాష్ట్ర అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి ముఖ్యమంత్రి కాలగలిగారన్నారు. కూకట్‌పల్లి ప్రజల ఆశీర్వాదం గొప్పదని, మరోసారి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తే దేశంలో రాజకీయ పరిస్థితులన్నీ మారుతాయన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ వేదికపై పలు పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేశ్, మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్‌రెడ్డి, కొప్పిశెట్టి దినేశ్‌కుమార్, గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



## ఎమ్మెల్యే గాంధీ పూజలు

హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీలోని శ్రీ ఆదిశక్తి పోచమ్మ తల్లి, శ్రీ కనకదుర్గ, భవానీ శంకర నాగరాజు సహిత నవగ్రహ దేవాలయం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గురువారం ప్రత్యేక పూజలు చేశారు.

– మాదాపూర్, ఫిబ్రవరి 29

# అథ్లెటిక్స్‌తో ఉల్లాసం.. ఉత్సాహం

■ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 29: నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. గత నెలలో గచ్చిబౌలిలో నిర్వహించిన తెలంగాణ ఉమెన్స్, మెన్ ఛాంపియన్‌షిప్, ఓవరాల్ ఛాంపియన్‌షిప్, మార్చ్ ఫస్ట్ పోటీల్లో తెలంగాణ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోషియేషన్ క్రీడాకారులు విజయం సాధించిన సందర్భంగా క్రీడాకారులను ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ.. యాంత్రిక జీవితంలో మన ఆరోగ్యం ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపేందుకు అథ్లెటిక్స్ క్రీడా ఒక జీవిత భాగస్వామి అయిందని, ప్రతి ఒక్కరు ఈ క్రీడలను నేర్చుకునేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ లైఫ్ అధ్యక్షుడు మర్రి లక్ష్మణ్‌రెడ్డి, కార్యదర్శి ప్రభుకుమార్, కోశాధికారి డి.లక్ష్మిరామస్వామి, సునీల్, శ్రీలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులను అభినందిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

### కుల సంఘాల అభ్యున్నతికి చర్యలు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి ఓం మణికంఠ నాయీ సేవా సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకటేశ్వర్లు నాయీ కార్యవర్గ సభ్యులతో గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే కుల సంఘాల అభ్యున్నతికి నిరంతరం పాటుపడేలా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వివిఎస్ఆర్ వెంకటేశ్, జి.రవీందర్, యాదగిరి, అశోక్, మధు, నరసింహ, బాలేశ్వర్, కోటి, రమేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సన్న శ్రీశైలంయాదవ్ జన్మదినం

కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ జన్మదిన వేడుకలు గురువారం ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య కోలాహలంగా జరుపుకున్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో పాటు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సన్న కవితతో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 29



## సీసీ రోడ్డు పనులు పరిశీలన

ఆల్విన్ కాలనీ డివిజన్ శంషీగూడ ఇంద్రహిల్స్‌లో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి నిర్మాణానికి రూ.56 లక్షలు మంజూరయ్యాయని, వారంలోగా పనులను ప్రారంభిస్తామని, నాణ్యతా ప్రమాణాలతో వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, అనిల్‌రెడ్డి, వెంకట్, రాజు, యాదగిరి, పద్మయ్య, కల్యాణ్, రవి పాల్గొన్నారు. – మియాపూర్, ఫిబ్రవరి 29



## కేపీహెచ్‌బీ కాలనీలో సదరన్ ట్రావెల్స్ బ్రాంచి

కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో సదరన్ ట్రావెల్స్ నూతన బ్రాంచి కార్యాలయాన్ని రాష్ట్ర స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ (ఐపీఎస్) అనిల్‌కుమార్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఆర్.సి.శేఖర్, సదరన్ ట్రావెల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి వెంకటప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. భారత ప్రభుత్వంచే నేషనల్ టూరిజం అవార్డును 8 సార్లు అందుకున్నామని, కొత్తగా ఏర్పాటు చేసిన శాఖతో కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో నమ్మకమైన సేవలందించనున్నట్లు తెలిపారు. – కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 29



## పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలి

త్వరలో జరగనున్న పది పరీక్షలకు విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిజాంపేట రోడ్డులోని జడ్పీ హైస్కూల్ పది విద్యార్థులకు పరీక్ష అట్టాలు, పెన్నులు, జామెట్రీ బాక్సులను కార్పొరేటర్ గురువారం అందించారు. సర్కారు పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. – మియాపూర్, ఫిబ్రవరి 29








దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను సచివాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి జగదీశ్వర్ గౌడ్ గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దూప దీప నైవేద్యం పథకంపై మంత్రితో చర్చించారు. ఆయన వెంట లక్ష్మీనారాయణ, వాసు, వెంకటేశ్, ప్రసాద్, సాంబశివరావు పాల్గొన్నారు. – మియాపూర్ , ఫిబ్రవరి 29

## సాయికృష్ణ పార్క్‌ను కాపాడాలి


కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 29: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి సాయికృష్ణ పార్క్‌ను కబ్జాకు గురికాకుండా సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్పొరేటర్ చిట్ల దివాకర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ గోపాల్‌రెడ్డి గురువారం కమిషనర్ రామకృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నాలుగేండ్లుగా లక్షల రూపాయాలను ఖర్చు చేసి పార్కును అభివృద్ధి చేయడంతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజాపయోగాలకు అవసరంగా ఏర్పాటు చేశామన్నారు. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు తిష్టవేసి పార్క్‌ను కబ్జా చేయాలని చూస్తున్నారని, దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని, పార్టీలకు అతీతంగా పార్కును పరిరక్షించుకునేందుకు ముందుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు సాంబశివరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.



కమిషనర్ రామకృష్ణారావుతో చర్చిస్తున్న కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు

## 'ట్వింకిల్ స్టార్ ఫౌండేషన్' రక్తదాన శిబిరం

కేపీహెచ్‌బీ కాలనీలోని 'ట్వింకిల్ స్టార్ ఫౌండేషన్' ప్రారంభోత్సవం సందర్భంగా గురువారం చైర్మన్ దుర్గాదేవి, మేనేజింగ్ డైరెక్టర్ గోపీనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కేపీహెచ్‌బీ కాలనీ కేంద్రంగా ప్రారంభమైన ట్వింకిల్ స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథలైన వృద్ధులు, చిన్నారులకు చేయూతనందిస్తామని, రక్తదాన శిబిరంలో 70 మంది దాతలు రక్తదానం చేయగా రెడ్‌క్రాస్ సొసైటీకి అందించనున్నట్లు తెలిపారు.



– కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 29

## వైభవంగా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు

కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2లో నూతనంగా నిర్మించిన ఆలయంలో గురువారం శ్రీ రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. మూడ్రోజులుగా భక్తిశ్రద్ధలతో సాగుతున్న ఈ వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు, అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమి టీ సభ్యులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు, భక్తులు పాల్గొన్నారు.– కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి29



## వడ్డీ మాఫీపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు

మాదాపూర్, ఫిబ్రవరి 29: ప్రాపర్టీ ట్యాక్స్‌పై 90 శాతం వడ్డీని మాఫీ చేసినందుకు హఫీజ్‌పేట్ బీజేపీ నాయకుడు బోయిని అనూష మహేశ్‌యాదవ్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 10 రోజుల క్రితం జీహెచ్ఎంసీ కమిషనర్, జీహెచ్ఎంసీ బీజేఎల్పీ నేత శంకర్ యాదవ్‌ను కలిసి ప్రాపర్టీ ట్యాక్స్‌పై వడ్డీని మాఫీ చేయాలని, కరోనా సమయంలో ప్రజలు ఆర్థికంగా దెబ్బతిన్నారని, వారికి వడ్డీ మాఫీ చేసినట్లయితే కొంత ఊరట కలుగుతుందని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని అందించడం జరిగిందని, స్పందించి వడ్డీ మాఫీ చేసినందుకు మహేశ్‌యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 29: నిరంతరం ప్రజలకు చేరువలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని దుండిగల్ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ భరోసాను ఇచ్చారు. గురువారం తన కార్యాలయంలో దుండిగల్ మున్సిపాలిటీకి చెందిన పలు స్వచ్ఛంద, సంక్షేమ సంఘాల ప్రతినిధులతో పాటు కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలను అందించారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్‌లైన్లో మాట్లాడి సమస్యలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, గురుస్వామి బిక్షపతి, క్రిష్ణ పాల్గొన్నారు.

## మోదీ విధానాలతో కార్మికులకు అన్యాయం

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 29: నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఏఐటీయూసీ నేతలు విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా గురువారం జగద్గిరిగుట్టలో లాస్ట్‌బస్టాప్‌లో సమావేశం జరిపారు. సంపన్నవర్గాలకు దేశసంపద దోచిపెడుతూ పేదల హక్కు లు కాలరాస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో హరినాథ్‌రావు, రత్నం, వి.శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

## మృతదేహం లభ్యం

మాదాపూర్, ఫిబ్రవరి 29: గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన గురువారం మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై బాలరాజ్ కథనం ప్రకారం... ఈ నెల 22న మాదాపూర్‌లోని కావూరి హిల్స్ బస్‌స్టాప్ వద్ద గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందడంతో గమనించిన ఓ స్థానికుడు మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సమాచారం అందించాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం మృతుడు వయసు 40 ఏండ్లకుపైగా ఉండవచ్చని, చామనఛాయ రంగులో, చిన్నపాటి గడ్డంతో ఉంటాడని, మృతుడు శరీరంపై లైట్ గ్రీన్ కలర్ ఫుల్ టీ షర్ట్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వివరాలు తెలిసిన వారు ఎస్సై 9618057025 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# పరిపాలన దక్షతకు ప్రొ.యాదయ్య నిదర్శనం

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 29: జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగంలో సీనియర్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించిన ఎన్.యాదయ్యకు పదవీ విరమణ సన్మానం చేశారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వీసీ కట్టా నర్సింహారెడ్డి, రెక్టార్ కె.విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర్‌రావు, మాజీ రెక్టార్ గోవర్ధన్, సీఈఆర్‌సీ ఛైర్మన్ పార్వతీ, డైరెక్టర్ జయశ్రీ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి.పద్మావతి, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ కె.భాస్కర్ పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళాశాలలో ప్రొఫెసర్‌గా ఎన్.యాదయ్య అందించిన సేవలు గొప్పవని ప్రతిభతో పాటు సమయపాలన, విచక్షణతో వ్యవహరించడం ఆయన గొప్పతనమన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఎన్.యాదయ్య మెంబర్ కావడం ఆయన పరిపాలన దక్షతకు నిదర్శనమన్నారు. భవిష్యత్‌లో ఉన్నతంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



ప్రొ.యాదయ్యకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతున్న కళాశాల అధ్యాపకులు, సిబ్బంది

## అబ్బురపరిచిన వైజ్ఞానిక ప్రదర్శన

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 29: కుత్బుల్లాపూర్ డివిజన్ చింతల్ త్రివేణి పాఠశాలలో గురువారం విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. 200 స్టాల్స్ ఏర్పాటు చేసి పలు రకాల వినూత్నమైన ప్రదర్శనలతో విద్యార్థులు అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఎస్ఓ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ నళిని, సీఆర్ఓ వెంకట్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కబ్జాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు

కుత్బుల్లాపూర్/ మాదాపూర్/ శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 29: ప్రభుత్వ స్థలాలను యథేచ్ఛగా ఆక్రమించుకొని అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. గురువారం దుండిగల్-గండి మైసమ్మ మండలంలోని గాగిల్లాపూర్ విలేజ్‌లో సర్వే నంబర్ 214 ప్రభుత్వ స్థలంలో వెలిసిన ఇంటి నిర్మాణంతో మూడు బేస్‌మెంట్లను రెవెన్యూ అధికారులు జేసీబీతో కూల్చివేశారు. అనంతరం ప్రభుత్వ స్థలాల్లో బోర్డులను ఏర్పాటు చేసి, ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

### మాదాపూర్ సున్నం చెరువులో..

☛ మాదాపూర్ సున్నం చెరువులోని బఫర్ జోన్, ఎఫ్‌టిఎల్‌లో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలపై గురువారం శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐ ఆర్ల శ్రీను పర్యవేక్షణలో అనుమతులకు విరుద్ధంగా చేపట్టిన ఐదు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని, అక్రమంగా నిర్మాణాలు చేపడితే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే వాటిపై చర్యలు తీసుకుంటామని ఆర్ఐ శ్రీను తెలిపారు. ఇరిగేషన్ ఏఈ లక్ష్మీ నారాయణ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### గోపన్‌పల్లి పెద్దచెరువు సమీపంలో..

☛ శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్‌పల్లి పెద్దచెరువు సమీపంలో వెలసిన అక్రమ నిర్మాణాలను ఇరిగేషన్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు గురువారం కూల్చివేశారు. గోపన్‌పల్లి పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ ప్రాంతాల్లో వెలసిన పలు అక్రమ నిర్మాణాలను ఈ సందర్భంగా జేసీబీ సహాయంతో కూల్చివేశారు. అక్రమంగా వెలిసన 3 గదులు, 6 తాత్కాలిక నిర్మాణాలు( ఫెడ్స్), నిర్మాణంలో ఉన్న ఓ బిల్డింగ్ గోడలను సిబ్బంది కూల్చివేశారు. ఈ కూల్చివేతలను అడ్డుకుంటు పలువురు ఆక్రమణదారులు అధికారులతో వాగ్వివాదానికి దిగడంతో పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. ఇరిగేషన్ ఏఈ నాగరాజు, శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారి రాము, జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఈ కూల్చివేతల్లో పాల్గొన్నారు.



అక్రమ కట్టడాలను జేసీబీ సహాయంతో కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు



## మంచి వేతన ఒప్పందం చేయిస్తా..

జీడిమెట్ల పారిశ్రామికవాడలో ఉన్న థర్మో కేబుల్ కంపెనీ కార్మికులకు వచ్చే ఏప్రిల్ నెలలో మంచి వేతన అగ్రిమెంట్‌ను చేయించేలా కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక నాయకుడు చింతల నాగరాజు అన్నారు. గురువారం థర్మో కేబుల్ కంపెనీ ప్రతినిధులు ప్రీతి అగర్వాల్, రమేశ్ వర్మ, మనోహర్ హెగ్డేలతో ఆయన సమావేశమై అగ్రిమెంట్ డిమాండ్ లెటర్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఫిలిప్స్, జి.వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు. – జీడిమెట్ల, ఫిబ్రవరి 29

## షెడ్డును తొలగించాలి

అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్‌లో మూడేళ్ల క్రితం వినాయక మండపం కోసం అపార్ట్‌మెంట్ వాసులు రోడ్డు మధ్యలో రేకుల షెడ్డును ఏర్పాటు వేశారు. ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికి వరకు తొలగించక పోవడంతో రాకపోకలకు ఆటంకం కలుగుతుందని పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులకు, ఇటివలే కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పర్వత్‌నగర్ వాసులు మండిపడుతున్నారు.



– అల్లాపూర్, ఫిబ్రవరి 29

## 'గ్రాండ్ పేరెంట్స్ డే' వేడుకలు

సూరారం వెంకట్‌రాంనగర్‌లోని బచ్చన్ స్కూల్‌లో గురువారం 'గ్రాండ్ పేరెంట్స్ డే' వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమాన్ని బచ్చన్ స్కూల్ అకాడమీ డైరెక్టర్ దీప్తిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనగా, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పైనం వేణుమాధవ్, ప్రిన్సిపాల్ సరిత తదితరులు పాల్గొన్నారు.



– కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 29


**BEFORE THE HON'BLE DISTRICT CONSUMER COMMISSION-III AT HYDERABAD C.C. NO. 503/2022**

BETWEEN:-
Bharat Reddy S/o. Late Narasimha Reddy, Aged about 41 years, Occ: legal Manager, Office at " Country Club Hospitality and Holidays Ltd", 6-3-1219/A, Country Club Kool, Begumpet, Hyderabad - 500016
**..COMPLAINANT**
AND
Car Timez, Plot No. 17, 100 Feet Road, Near Samsung Customer Service Center, Madhapur, Hyderabad **...OPPOSITE PARTY**
In obedience to the directions of the Hon'ble District Consumer Disputes Redressal Commission in **CC No. 503/2022** dated 23-01-2024 directed the Complainant to get the Notice published in the local edition of Namaste Telangana News paper, and accordingly the publication is being made. The matter now stands posted to 28-03-2024, for Opposite party appearance either in person or through a counsel. If you fail to appear, the Hon'ble commission may pass appropriate orders by setting you as exparte.
**(BY ORDER OF DISTRICT COMMISSION)**
Counsel for Appellant,
**Sd/- A. Naveen Kumar,** 15-93
Kodandaramnagar, Dilsukhnagar, Hyderabad

**IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-X ADDL. METROPOLITAN MAGISTRATE COURT, AT: MEDCHAL**
**E.P.No. 29 OF 2023**
**IN**
**O.S.No. 309 OF 2019**

BETWEEN:
Smt. P. Sumalatha and 04 others
... Decree Holders / Plaintiffs
AND
M/s. S.N.J.L. Plastic Industries Rep. by its Proprietor Sri K.S.L. Prasad
... Judgment Debtor / Defendants
**NOTICE**
To,
M/S.N.J.L. Plastic Industries Rep. by its Proprietor Sri K.S.L. Prasad S/o. Late K.V.Rao, aged about 55 years, R/o. Plot No. 131, Guru Krupa, N.C.L. Colony, Petbasheerabad, Jeedimetla Village, Qutubullapur Mandal, Medchal-Malkajgiri District - 500055
Also at
Sri K.S.L. Prasad, S/o. Late K.V. Rao, aged about 55 years, M/S.N.J.L. Plastic Industries Rep. by its Proprietor Industrial shed bearing Shed No. 5-55/4/1 in Sy.No.169/P, Phase V, Jeedimetla Extension, Doolapally Village, IDA Jeedimetla, Dundigal Mandal, Medchal-Malkajgiri - 500055
... Judgment Debtor
Please take notice that the above named Decree Holders filed E.P.No.29 of 2023 against you to deliver peaceful physical possession of the suit schedule property to the Decree Holders and to appoint the Hon'ble Court Bailiff for the delivery of peaceful physical possession in respect of the suit schedule property under Order 21, Rule 37 of CPC and the said matter is posted on 26-03-2024 at 10.30 A.M. for your appearance and answer.
Therefore, you are hereby requested to appear in the above said E.P. proceedings either in person or through an advocate on 26-03-2024 at 10.30 A.M., before the above Hon'ble Court otherwise the matter will be decided in your absence as per law.
// BY ORDER OF HON'BLE COURT //
**Sd/- B .Vijaya Gopal Rao,**
LLM; PG Dip in ADR (NALSAR), Advocate
2-111, DUNDIGAL, Hyderabad-500043